AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.16/2021/SP/TS** **Date: 05-03-2021**

# శ్రీ సత్యసాయి ప్రగతి పథం – తెలంగాణ రాష్ట్రం

(జిల్లా అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, అన్ని విభాగాల రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి సమన్వయకర్తలకు మరియు జోనల్ ఇంచార్జులకు)

తేది: 13.03.2021, శనివారం

సమయము: ఉ: గం.9 నుండి సా: గం.4 ల వరకు

మాధ్యమం : ఆన్ లైన్ (గూగుల్ మీట్ లింక్ ఒకరోజు ముందు పంపబడుతుంది)

జిల్లా అధ్యక్షులకు మరియు రాష్ట్ర సమన్వయ కర్తలకు,

ఆత్మీయ సాయిరాం!

శ్రీ సత్యసాయి సెంటర్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ (SSSCHV), ప్రశాంతి నిలయం ద్వారా శ్రీ సత్యసాయి ప్రగతి పథం కార్యక్రమం స్వామివారి దివ్యానుగ్రహంతో మన తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైంది. తొలివిడతలో 2021, ఫిబ్రవరి 27,28 తేదీలలో ఆన్లైన్ ద్వారా 8 జిల్లాలలోని 15 సమితుల కన్వీనర్లు, ఇతర సమన్వయకర్తలకు, శ్రీ సత్యసాయి సెంటర్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధీర్ భాస్కర్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా నిర్వహించబడింది.

## సంక్షిప్తముగా ఈ కార్యక్రమం :

A. అంతర్గత విలువలతో కూడిన స్వామివారి సందేశాలను ఏ రీతిగా అధ్యయనం చేయాలి ?

B. స్వామివారు బోధించిన ఆచరణాత్మక ఆదేశాలను లోతుగా అవగాహన చేసుకోవడంలోని పరమార్థం ఏమిటి ?

C. వినయంతో కూడిన సాధన ద్వారా లబ్ధిదారులు ఎవరు ?

D. సేవా కార్యక్రమాలలో ఆధ్యాత్మిక అభ్యాస పరమార్థం ఏమిటి ?

మొదలగు వివిధ అంశాల వివరణతో కూడిన ఈ కార్యక్రమం, స్వామివారి దివ్య ప్రవచనాల ఆధారంగా, పాల్గొను సభ్యుల పూర్తి ప్రమేయంతో నిర్వహించబడుతోంది.

"స్వామివారి దివ్య సందేశ వ్యాప్తిలో భాగంగా మరియు స్వామివారి సందేశముల స్వీయ అవగాహన విధానములలో మార్పు కోసము ఈ కార్యక్రమము ప్రత్యేకముగా నిర్ణయించబడింది. రాష్ట్రములోని మరియు రాష్ట్రములో గల జిల్లాలలోని కార్యకర్తలందరు (రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మరియు జోనల్ స్థాయి) ఈ పవిత్ర సందేశమును సరైన రీతిలో అవగాహన చేసుకొని విస్తృతంగా వ్యాప్తి చేయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. ఈ కార్యక్రమములో ముఖ్యముగా ఎవరికివారు కాకుండా జిల్లాస్థాయి కార్యకర్తలు అందరూ ఒకే ప్రదేశము నుండి స్పందిస్తే చాలా ఉపయోగకరముగా ఉంటుంది. మీ జిల్లా కార్యకర్తలందరు కలసి చర్చించుకొని మంచి స్పందన తెలియ జేసే విధము ఈ ప్రక్రియకు చాలా ఉపయోగకరం, అవసరము కూడా... ఆ జిల్లాకే కాక రాష్ట్రానికి కూడా విశేష సూచనలు అందజేయగలిగే అవకాశం ఉంటుంది. అందుకు కార్యకర్తలందరు (ఎవరి జిల్లాలో వారు) ఒకే చోటు నుండి మందిరమైనా సరే లేదా, ఒక ఇంటినుండైనా ఈ కార్యక్రమములో పాల్గొంటే చాలా బాగుంటుంది, అని గ్రహించాలి."

ఇట్టి మహత్తర కార్యక్రమంలో పైన పేర్కొన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులతో పాటు పరమార్థం పొందగలరు.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్